విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

బదిలీ కలెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన ఉద్యోగ సంఘ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: కలెక్టర్ క్యాంపు కార్యా లయంలో పొట్టి శ్రీరాములు నెల్లూ రు కలెక్టర్ కే.వీ. యన్ చక్రధర్ బాబు ఏపీ జెన్‌కో రాష్ట్ర జి.యం గా పదోన్నతి పై వెళ్లిన శుభ సందర్భంగా ఏపీ జిఇఫ్ జిల్లా చైర్మన్ చేజెర్ల సుధాకర్ రావు, సెక్రటరీ దేవిరెడ్డి రమణారెడ్డి ఏపీ రిటైర్డ్ మెడికల్ ఎంప్లాయాస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అరెకొండ హరిబాబు, సెక్రటరీ కల్పం శ్రీనివాసులు గౌరవప్రదంగా కలిసి అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలను, ఉద్యోగులను తనదైన మేనేజ్మెంట్ తో కోవిడ్ నుండి కాపాడుకుంటూ రావడంతో పాటు, ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు చేరేటట్లు చూడడంతో పాటు, ఉద్యోగులకు సంబంధించిన విషయాలపై సకాలంలో స్పందిస్తూ అనేక మందికి కారుణ్య నియామకాలు జరిపి జిల్లా ప్రగతిని దేశ స్థాయిలో తీసుకువెళ్లి జిల్లా ఖ్యాతిని నిలబెట్టిన కలెక్టర్ కె.వి.యన్ చక్రధర్ బాబుని ఉద్యోగ సంఘ నాయకులు రిటైర్డ్ ఎంప్లాయిస్ నాయకులు ఘనంగా అభినందించారు. కరోనా టైంలో బెడ్స్ కేటాయించక ఉద్యోగులు ఇబ్బందిపడుతున్నారు అని మెసేజ్ పెట్టిన వెంటనే స్పందించి జిజిహెచ్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లో బెడ్స్ కేటాయించి ఉద్యోగులు ప్రాణాలను కాపాడిన ఘనత కలెక్టర్ ది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు డాక్టర్ కేఈసి విద్యా సాగర్ , శేషగిరిరావు, ఆర్ ఇందిరా, ఖాదర్ మస్తాన్, నాగేశ్వరరావు, వెంకటేశ్వ ర్లు, ఆర్ వి రమణయ్య, ఎల్లయ్య, షబ్బీర్, పుల్లయ్య పాల్గొన్నారు.

భూపోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దాం..

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి సందర్భంగా చంద్ర రాజేశ్వరరావుకు నివాళులర్పించారు. తొలితరం కమ్యూనిస్టు ఉద్యమ అగ్ర నాయకులలో చంద్ర రాజేశ్వరరావు ఒకరిని కృష్ణాజిల్లా చల్లపల్లికి దగ్గరగా వున్న మంగళాపురం గ్రామం వీరి పుట్టిన ప్రాంతం అని, పేదలకు సాగుభూముల సాధన కోసం చిన్న వయసులోనే చల్లపల్లి రాజాకు వ్యతిరేకంగా పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించారని వారి కుటుంబంలో తన వాటాగా వచ్చిన భూములను పేదలకు పంచారు. ఆ తర్వాత క్రమంలో కమ్యూనిస్టు ఉద్యమ అగ్ర నాయకులుగా ఎదిగారు. 28 సంవత్సరాల జాతీయ కార్యదర్శిగా పనిచేసి అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకా తిసుకొచ్చిన నాయకుడు జనసేవాదల్ స్థాపించి మహిళలకు రక్షణగా, యువ కమ్యూనిస్టులను తయారు చేసారన్నారు. రాజేశ్వరరావు తన వీలునామాలో కూడా కమ్యూనిస్టు ఉన్నత విలువలు, సంప్రదాయాలు అంటే ఏమిటో చూపారు ఈ తరం నాయకులకు ఆదర్శవంతమైన వీలునామా వేరొకరికి వుందో లేదో తెలియదు, ఉంటే ప్రజల స్ఫూర్తికోసం తెలియ పరచవలసిన అవసరం వుంది అన్నారు. ప్రజాఉద్యమకారుడుగా, ఆందోళన కారుడుగా, పోరాట యోధుడిగా నిర్మాణదక్షుడిగా నిబద్ధత- నమ్మిన సిద్ధాంతం పట్ల అంకిత స్వభావం కలిగిన వాడిగా చంద్ర రాజేశ్వరరావు దేశ చరిత్ర లో నిలిచి పోయారని సిపిఐ నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాయవాది అరిగెల నాగేంద్ర సాయి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

రాజధాని ఎక్స్‌ప్రెస్ లో పొగలు

విశాలాంధ్ర - కావలి: చెన్నై నుండి ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్ ప్రెస్ కు తృటిలో ప్రమాదం తప్పింది. రైలు లోని బి-5 బోగీ వద్ద పొగలు రావడంతో నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్ లో ఆదివారం దాదాపు 20 నిముషాలు పాటు నిలిచిపోయింది. పొగలు రావడంతో ప్రయాణికులు భీతిల్లారు. అనంతరం రైల్వే సిబ్బంది పొగలు వస్తున్న బోగీని పరిశీలించారు. బ్రేకులు పట్టివేయడంతో చక్రాల వద్ద నుంచి పొగలు వచ్చినట్లు కావలి రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీహరిరావు తెలిపారు. ఈ ఘటనలో ఎవ్వరికి ప్రమాదం జరగలేదని ఆయన తెలిపారు. రైల్వే సిబ్బంది మరమ్మతుల అనంతరం రాజధాని ఎక్స్ ప్రెస్ అక్కడ నుండి బయలు దేరింది.

సీత రాములను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర - కావలి : శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి స్థానిక పాతఊరు పోలేరమ్మ అరుగు వద్ద గల రామ మందిరం నందుసీత రాములను దర్శించుకున్నారు. ఆదిలక్ష్మి చేతుల మీదుగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు డైరెక్టర్ కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, 7వార్డ్ ఇంచార్జి కలగయ్య, పట్టణ మహిళా మండలి అధ్యక్షురాలు పోను గోటి అనురాధ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌పి విజయరావుకు సత్కారం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: యస్.పి. విజయ రావు ని జడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, డిఆర్ ఉత్తమ్ హెూటల్ అధినేత మెట్టకూరు ధనంజయ రెడ్డి, రియాజ్ హెూటల్ యజమానిరియాజ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, బొకేలను అందజేసి సత్కరించారు.

భవిష్యత్ తరాలకు భరోసా ముఖ్యమంత్రి జగనన్న - ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భావి తరాల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అనేక రకాల సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భవిష్యత్ తరాలకు భరోసా అందిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చేజర్ల మండలం మామూడూరు ఎస్సీ కాలనీలో ఆయన ప ర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం నాలుగు సంవత్సరాల కాలంలో వారి కుటుంబానికి అందచేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాల బ్రోచర్ ను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల అభ్యున్నతికి అనేక పథకాలను ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి బాసటగా నిలస్తున్నారని అన్నారు.అంతేకాక సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా గ్రామాల్లో సమస్యలను త్వరగా తెలుసుకుని మరింత త్వరగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసు కుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులుకాలనీలోడ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనేఆయా శాఖలఅధికారులతో ప్రతిపాదనలు సిద్ధం చేయించి మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -కలువాయి : మండల ప్రజా పరిషత్ కార్యాలయం సోమవారం సర్వసభ్య సమావేశం ఉదయం10:30 నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏ. అప్పాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారు లు అందరూ హాజరు కావాలని ఆయన తెలిపారు.

జగన్‌మోహన్‌రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి : జడ్పీటీసీ

విశాలాంధ్ర- కలువాయి : రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్ మోహన్ రెడ్డి తోనే సాధ్యమని జడ్పిటిసి పేర్కొన్నారు. కలువాయి మండలంలోని బాలాజీ రావు పేట గ్రామంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం లో ఆదివారం 3 వ రోజు నిర్వహించారు . వైసీపీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి , ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి , తోపు గుంట ఎంపీటీసీ ఎంపిఎన్ ప్రసాద్, వైసీపీ నాయకులు సోమల మోహన్ రెడ్డి, వాలంటీర్లు గృహ సారథులు, ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న చేస్తు న్న అభివృద్ధి పనులు, ఇస్తున్న పథకాల గురించి వివరించారు.

12న ఐటిఐ, డిప్లమా విద్యార్థులకు జాబ్ మేళా

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: రూరల్ మండలం కొత్తూరులోని ఎస్ఆర్ఆర్ ప్రైవేట్ ఐటిఐ కళాశాలలో ఈ నెల 12వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు, ఆ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ ఎస్ఏ.రెహమాన్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నైకి చెందిన విండ్ టర్బైన్ బ్లేడ్స్ తయారీ పరిశ్రమ ఇండచ్ కంపోసిట్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ (ఐసిటిపిఎల్) ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నామని తెలిపారు. జాబ్ మేళా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. మేళాలో డిప్లమా (మెకానికల్ పురుషులు), డిప్లమా (ఆల్ బ్రాంచెస్ మహిళలు), ఐటిఐ (ఆల్ ట్రేడ్స్) పూర్తి చేసిన విద్యార్థులు, అన్ స్కిల్డ్ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. జాబ్ లొకేషన్ చెన్నై, సూళ్లూరుపేటలో ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వాళ్ల పేర్లు ఈ నెల 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోగా కళాశాలలో, లేదా 9703967967 నెంబర్ కు ఫోన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు సుమారు రూ.16 వేలు నెలసరి వేతనం ఉంటుందని తెలిపారు.

విజయవంతంగా 'మా నమ్మకం నువ్వే మా భవిష్యత్తు నువ్వే జగనన్న'

విశాలాంధ్ర- పలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో మూడవ రోజు ఆదివారం సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 'మా నమ్మకం మా భవిష్యత్తు నువ్వే జగనన్న' కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా అయ్యవారి పల్లి గ్రామపంచాయతీలో జరిగిన జగనే మా నమ్మకం కార్యక్రమంలో పాల్గొన్న అయ్యవారిపల్లి ఉపసర్పంచ్ మద్దులూరి కొండలరావు,మాజీ సర్పంచ్ ప్రగడ వెంకటేశ్వర్లు, గ్రామ వైసీపీ నాయకులు బచ్చు వెంగళరావు, బచ్చు రోశయ్య, ఆవుల మనోహర్, గ్రామ గృహ సారథులు, గ్రామ వలంటీర్లు ప్రతినివాసానికి వెళ్లి ప్రభుత్వం ముఖ్యమంత్రి అందిస్తున్న అండదండలు, ఆయా కుటుంబాలకు చేస్తున్న ప్రయోజనాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఇదే సందర్భంలో గృహాలకు స్టిక్కర్లు అంటించారు.

సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - కావలి : స్థానిక వెంగళరావు నగర్ లోని సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు సంస్థ కా ర్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహిం చారు. కావలి పట్టణంలోని అడవిరాజు పాలెం కు చెందిన వరముణి కుమార్ - అనీల దంపతుల కుమార్తె ఘన సాహితి పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు వారి కుమార్తె ఘన సాహితి పుట్టినరోజు సందర్భంగా ఆడంబరాలకు పోయి వృధా ఖర్చులు చేయకుండా పేద పిల్లలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు వరముణి కుమార్, అనీల, కీర్తి వర్ధన్, ఘన సాహితి లు పాల్గొని అన్నదానం నిర్వహించారు.

సచివాలయ కన్వీనర్ ల సమావేశం

విశాలాంధ్ర -ఉదయగిరి: మండల పరిధిలోని 17 గ్రామ సచివాలయ కన్వీనర్ల సమావేశం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు జి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తీరుతెన్నులను ప్రజల నుంచి తెలుసుకొనేందుకు నువ్వే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని గ్రామ సచివాలయ కన్వీనర్లు పూర్తి విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్ వాలంటీర్ తో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ఆ కుటుంబ సభ్యులు పొందుతున్న సంక్షేమ పథకాలు లను వివరించి సంతృప్తి పొందిన కుటుంబ సభ్యుని చేత టోల్ ఫ్రీ 8296082960 నెంబరుకు ఫోన్ చేయించాలన్నారు. అనంతరం ఆ ఇంటి యజమాని అనుమతితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బొమ్మగల స్టిక్కర్ అతికించాలన్నారు. పట్టణాల్లో గ్రామాల్లో అర్హులుగా ఉండి సంక్షేమ పథకాలు లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోవాలన్నారు . పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామ సచివాలయ కనుమరులకు సచివాలయ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్నే కార్యక్రమం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముత్తుజ హుస్సేన్, 17 గ్రామ సచివాలయ కన్వీనర్లు పోతున్నారు.

బోగోలులో ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బాబా మందిర వ్యవస్థాపకురాలు డాక్టర్ బచ్చు అమర జన్మదినం ఆలయ 11వ వార్షికోత్సవం సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు బాబా మందిర కమిటీ నిర్వాహకుడు డాక్టర్ ఆనందసాగర్ తెలిపారు. ఈ వైద్య శిబిరం లో హృద్రోగ నిపుణుడు డాక్టర్ ఎం జయరాం న్యూరాలజీ డాక్టర్ ఏ వైష్ణవి కీళ్లఎముకలు డాక్టర్ కె శశిధర్, ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎస్ రవీంద్రరెడ్డి, కిడ్నీ, పిత్తాశయ నిపుణులు డాక్టర్ వైయువరాజ్, క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎస్అవినాష్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . శిబిరానికి వచ్చిన రోగులకు ఆలయ కమిటీ భోజన వసతి కల్పించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైద్య సిబ్బంది, వాలంటీర్లు, మహిళా సాయి సేవకులు పాల్గొన్నారు.

మానవాళి హితం కోరేదే రంజాన్ పండుగ

నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు షేక్అబ్దుల్అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్, స్థానిక డైకస్ రోడ్డులోని జక్రియా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆదివారం సాయంత్రం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏ మతానికి చెందిన పండుగైనా దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుందని, మొత్తం మానవాళి హితాన్ని ఆకాంక్షించే పవిత్రమైన సందర్భమే రంజాన్ పండుగ మాసమని అబ్దుల్ అజీజ్ ప్రకటించారు. ఇస్లామీయ కేలండర్లో 9వ మాసం 'రంజాన్' అని, ఈ నెలలోనే 'దివ్య ఖురాన్' అవిర్భవించిందని తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసమని, ఈ పావన సమయంలో భక్తితో ఉపవాసం చేసిన వారి అన్ని తప్పులూ మన్నించబడతాయని పేర్కొన్నారు. పేదవారు సైతం పండుగను సంతోషంగా జరుపుకోవడమే 'జకాత్' ప్రధాన ఉద్దేశ్యమని, తిండి బట్టకు నోచుకోని అభాగ్యులను ఆదుకోవడం నిష్టతో కూడిన నియమం అని వెల్లడించారు.కఠినమైన ఉపవాస విధిపూర్తి చేసుకుని జరుపుకునే ఇఫ్తార్ విందుతో ప్రతిఒక్కరిలో పరస్పర సోదరభావం, ఆత్మీయత, సహృద్భావాలు వెల్లువిరుకుతాయని, పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృక్పథానికి ఆ కలయికలు నిదర్శనంగా నిలుస్తాయని ప్రకటించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో మసీదు మరో నిధులు కేటాయించే వారిని వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని నిర్వీర్యం చేసిందని, ప్రతి సామాజికవర్గాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని ఇతవు పలికారు. తాను మేయర్ గా ఉన్నప్పుడు కొన్ని మసీదుల్లో మోడ్రన్ టాయిలెట్స్ నిర్మించామని మసీదుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వాలు సహాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు కూడా సరిగ్గా చేయడం లేదని నూతనంగా వచ్చిన కమీషనర్ అయినా దృష్టి సారించి మసీదుల వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు.వారితోపాటు సాబీర్ ఖాన్, అల్లాబక్షు, మౌలానా అజీజ్, అష్టల్, అస్లాం, మున్నా, ఖాసీం, ఇబ్రాహీం పాల్గొన్నారు.

గోవిందరాజ పురంలో ' మా నమ్మకం నువ్వే జగన్..'

విశాలాంధ్ర- మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గం ప్రతి ఇంటి పెద్ద బిడ్డ పెద్దలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదే శాలు మేరకు ఆదివారం మనుబోలు మండలం జట్ల కొండూరు పంచాయతీ గోవిందరాజుపురంలో సర్వేపల్లి నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ గుంజి రమేష్ ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లినపుడు ప్రజలు జగన్ ప్రభుత్వం కి తమ పూర్తి మద్దతు తెలుపుతూ జగన్ స్టికర్, వారి ఇంటికి, వారి ఫోన్ కి వేసుకుంటా రన్నారు. జగన్మోహన్ రెడ్డి శాశ్వత సిఎంగా, కాకాణి గోవర్ధన్ రెడ్డి శాశ్వత శాసన సభ్యులుగా ఉంటారని ప్రజలు కోరుకుంటు న్నార న్నారు. ఈ కార్యక్రమం లో గుత్తికొండ మమత, గృహ సారధు లు బిట్ర హరి, తాళ్ళురు పోలయ్య, అందే సుబ్బారాయుడు, మాదా ధనుంజయ్య, మాదా బ్రహ్మయ్య, కంటే సాయి తేజ, పాదల నాగార్జు న్, మాదా రామకృష్ణ, అందే రాజేష్, తాళ్ళురు మణి పాల్గొన్నారు.

తల్లి దండ్రులు కోల్పోయిన చిన్నారులకు ఎన్ఎస్ఆర్ ట్రస్టు అండ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూ రు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భా గం గా ఇందుకూరుపేట మం డ లం కొత్తూరు పంచా యతీలో పర్యటిస్తుండగా హరి జన వాడకి చెందిన ఇరగరా జు నాగమణి, ఇరగరాజు పద్మావతి తల్లిదండ్రులు కోల్పో యి ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఉండడంతో ఆ చిన్నారుల పేర్లపై నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ బ్యాంకులో ఇద్దరు పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చే వరకు రూ. 40,000 రూపాయలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించి ఆ పత్రా లను వారి కుటుంబ సభ్యులకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అందించారు.

ప్రజారోగ్య వేదిక సావనీరు ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రజారోగ్య వేదిక ఆధ్వర్యంలో సావనీరు ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ఈరోజు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ న డాక్టర్ పి.శ్రీనివాసులు రెడ్డి ప్రజారోగ్య వేదిక సావనీరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రోగ్రెసివ్ డాక్టర్స్ ఫోరం నాయకులైన డాక్టర్ లింగారెడ్డి " "ప్రజారోగ్యం సవాళ్లు- పరిష్కారాలు " అనే అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని, జీడీపీలో కనీసం ఐదు శాతం బడ్జెట్ కేటాయించాలని, బోర్ కమిటీ సూచనలు ఈరోజు వరకు అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన 2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం నినాదం 2023 వరకు సాధించుకో లేకపోయామన్నారు. ప్రభుత్వాసు పత్రులను అభి వృద్ధి చేయాలని, ఆసుపత్రులలో అవసరమైన డాక్టర్లను, సిబ్బంది ని, మందులను సమకూర్చకుండా ప్రజారోగ్యం ఎలా బాగుపడ గల దన్నారు. కరోనా వ్యాధి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ వైద్యాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య వేదిక అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎం.వి. రమణయ్య, టీ. కామేశ్వర రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు డాక్టర్ బి. రాజేశ్వరరావు, జి. శ్రీనివాస్ రావు ప్రజారోగ్య వేదిక కార్యకర్తలు, ఇతర సంఘాల నాయకులు హాజరయ్యారు.

నిరుపేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కావలి: హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్ లో నిరుపేద ముస్లిం మహిళలకు చీరలు, టవల్స్ పంపిణీ చేశారు. కావలి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నషేక్. జమాల్ వలి బాషా భార్య షేక్ హామీదున్నీసా బేగం జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు విచ్చేసి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లీమ్ మహిళలకు చీరలు, టవల్స్ పంపిణీ చేయడం ఎంతో అభినందనీయం అని, జమాల్ చేస్తున్న సామాజిక సేవలను కొనియాడారు. వృత్తి రీత్యా పోలీస్ శాఖ లో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి అని, దృఢసంకల్పం, అంకిత భావం తో విధులు నిర్వహిస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు పొందుతున్నారని అన్నారు. భగవంతుడు వారి కుటుంబానికి ఎల్లవేళలా, అన్నివిధాల సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ ల్ జిల్లా అధ్యక్షులు పందిటి కామరాజు, హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, గౌరవ సలహాదారులు మొగల్ సిరాజ్ బేగ్, చేవూరు ప్రభయ్య, బి.వి.రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.వి.ప్రసాద్ రావు, కే.రాందుర్గా, షేక్. జమీర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం: టిడిపి

విశాలాంధ్ర - కావలి: రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని రాష్ట్ర సాధికారిక కన్వీనర్ పి.ఎల్ రావు పేర్కొన్నారు. కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం ఆదివారం కావలి పట్టణ టిడిపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు పరిధిలోని కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల బీసీ సాధికారిక, ముదిరాజ్ ల సమావేశం పార్లమెంటు టిడిపి అధ్యక్షులు కొండా తిరుపతిరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పి.ఎల్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున ప్రతినిధులను నియమిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. టిడిపి పార్టీ బీసీలకు, ముదిరాజుల ఎదుగుదలకు తీవ్రస్థాయిలో కృషి చేస్తుందని, ప్రతి పార్లమెంటు పరిధిలోని బీసీలు ముదిరాజులు విశేషంగా కృషిచేసి పార్టీ విజయానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల టిడిపి ముదిరాజ్ నాయకులు కొండా వెంకట్రావు, పిలిమిట్ల వెంకట నారాయణ, సుబ్రహ్మణ్యం, పులుసు రమేష్ ఆదినారాయణ, కావేటి సూర్య, పుల్లయ్య, ప్రసాద్, దయాకర్ పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే..స్టిక్కర్లు పంపిణీ

-48వ డివిజన్ లో వైసిపి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ముద్రించిన స్టిక్కర్లను, కరపత్రాలను, ఆదివారం స్థానిక 48వ డివిజన్ లో వైసిపి నాయకులు ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయా..లేవా అంటూ ఆ డివిజన్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పథకాలపై అడుగుతూ ప్రతిస్పందన తెలుసుకుంటూ గడపడ గడప కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. 8296082960 నంబర్ కు మిస్ కాల్ చేసి ప్రభుత్వానికి సమస్యల పై విన్నపించవచ్చని అవగాహన కల్పిస్తున్నారు. కోటమిట్ట, పొర్లు కట్ట తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ డివిజన్ ఇంచార్జ్ ఎస్ కె.సిద్దిక్ మాట్లాడారు. మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు తాము ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ అందుకోవాలన్నదే ప్రభుత్వదేయమన్నారు. ముఖ్యంగా ఎన్నో ప్రభుత్వ పథకాలను ప్రజా ప్రయోజనాల, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాద కార్యక్రమంలో భాగంగా తాము గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ వైసిపి కన్వీనర్లు ఆవుల నాగేంద్ర, దండు మునికృష్ణ, పుత్తూరు సురేష్, బెల్లంకొండ వాణి, ఎల్లోజి చంద్ర, శాంతి, ఎస్ కె.హర్షద్, ఎస్ కే. ముజామిల్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

In The Court of the Seniour Civil Judge: Gudur
I.A.No. 144/2022
O.S.No. 249/2011
1. Modu Leelamma 2 Others ....Petitioners/Plaintiffs
V/S
1. Rajamma (Died) 3 Others ....Respondents/Defendants
5. Bayya Madhu,
6. Kadiri Mamjula,
7. Pillimitla Santhi ......Respondents/Proposed LRS of deceased 1st Defendant.
Notice
To
R6. Kadiri Manjula, w/o Seenaiah.
R7. Pillimitla santhi, w/o Late Kondanda Ramaiah.Respondents & same addres, Residing at D.No. 20-1-208, thiru supeta, kondadibba, mulapeta, Nellore City, SPSR Nellore Dist.
పై నెంబరు కేసులో పిటిషనర్లు / వాదులు మీ మీద పై వారి కోర్టు ప్రపోజ్‌పార్టీ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది.25-04-2023న వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానివకీలు ద్వారా గాని హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవల సింది లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
బొమిడి సంజీవయ్య బి.ఎ., బి.ఎల్.,
న్యాయవాది, గూడూరు

రైతాంగం పచ్చగా ఉంటే వీళ్లకు కడుపు మంట: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కనీస విలువలు, విషయ పరిజ్ఞానం లేకుండా కథనాలు రాస్తున్నారు ఓపత్రికలలో..రైతాంగం పచ్చగా ఉంటే వీళ్లకు కడుపు మంట రైతులకు గిట్టుబాటు వస్తుంటే చంద్రబాబు, సోమిరెడ్డికి కడుపు మండుతోంది..నెల్లూరు నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి ఒకదిన పత్రిక పత్రికలో వ్యవసాయ శాఖపై రాస్తున్న రాతలపై వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అపత్రికపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ కనీస విలువలు, విషయ పరిజ్ఞానం లేకుండా కథనాలు రాస్తున్నారు..వ్యవసాయ రంగంలో 13.18 శాతం ఏపీలో వృద్ధి రేటు నమోదు అయింది..గత ప్రభుత్వంలో వృద్ధి రేటు పెరగలేదు..ఉత్పత్తి తగ్గింది.. ధాన్యం ఉత్పత్తి చంద్రబాబు హయాంలో తగ్గితే వైసీపీ ప్రభుత్వంలో వర్షాలు సంవృద్ధిగా పడటంతో ఉత్పత్తి పెరిగింది. ఆర్బికేల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందించామన్నారు. పొలం బడి ద్వారా రైతులకు అవగహన కల్పించామని, రైతుల అవసరాలను ముందుగా గుర్తించి వారికి అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామన్నారు. చంద్రబాబు హయాంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి 1,623 కరువు మండలాలుగా ప్రకటిస్తే తమ ప్రభుత్వంలో ఒక్క మండలం కూడా ప్రకటించలేదన్నారు. రాష్టానికి కరువు రావాలని రైతులు విలవిల లాడలని కోరుకుంటున్నారు.. చంద్రాబునాయుడు లాంటి పనికి మాలిన వ్యక్తులు తిడితే పట్టించుకోం..గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రతి ఇంటికి వెళ్తే జనాలు చెబుతారు అక్కడికి వెళ్ళి చంద్రబాబు సెల్ఫి తీసుకోవాలి. తమ ప్రభుత్వంలో వ్యవసాయం లాభసాటిగా మారింది..మేము తీసుకున్న విధానాలవల్ల ఉత్పత్తి పెరిగింది. రైతులకు గిట్టుబాటు వస్తుంటే చంద్రబాబు, సోమిరెడ్డికి కడుపు మండుతోంది.. గత ప్రభుత్వంలో సోమిరెడ్డి మిల్లర్ల వద్ద ముడుపులు తీసుకొని రైతులను మోసం చేశాడు.. పారదర్శకంగా పరిపాలన చేశానని.. చంద్రబాబు చెప్పలగలదా..? మేము చేసిన అభివృద్ధిని చూపిస్తూ చంద్రబాబు సెల్ఫీ లు తీసుకోవడం సిగ్గు చేటు అన్నారు. జిల్లాలో టిడిపి భూస్థాపిమైందని నిన్న జరిగిన సమీక్షలో చంద్రబాబే ఒప్పుకున్నాడు.. చంద్రబాబుకు పాజిటివ్ ఓటు బ్యాంక్ లేదు.. ఆయన అంతంటి మోసగాడు లేడని టిడిపి నేతలే చెబుతున్నారు..చంద్రబాబు పర్యటనల వల్ల జిల్లాలో వైసీపీకి ఎలాంటి నష్టం ఉండదని మంత్రి కాకాని స్పష్టం చేశారు.

మన పుట్టిన రోజు వేడుకలు సమాజానికి స్పూర్తిగా నిలవాలి

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలను తెలుగు యువత నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నెల్లూరు నియోజకవర్గం ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, టిడిపి సీనియర్ నాయకులు పట్టాభి రామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ అందరూ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారని కానీ మనం జరుపుకునే వేడుకలు సమాజానికి స్పూర్తిగా నిలవాలని తెలిపారు. తెలుగు యువత నాయకుడు కృష్ణ యాదవ్ తన పుట్టిన రోజు నాడు 300 మంది చేత దానం చేయించడం సంతోషకరమని తెలిపా రు. రక్తం ఆవశ్యకత చాలా ఉందని అది మన దాకా వచ్చే వరకు దాని విలువ అర్థం కాదని, రక్తదానం ప్రాణదానంతో సమాధానం సమానమని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. యువత నాయకులందరూ సమాజానికి మార్గదర్శకులు కావాలని అందరూ తమ పుట్టిన రోజుల నాడు తమ పెద్దల జ్ఞాపకార్థం నాడు రక్తదానాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజా నాయుడు, సాబీర్ ఖాన్, అల్లాబాక్షు, తెలుగు యువత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు నివాళులు

విశాలాంధ్ర - నెల్లూరు: కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 29 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి ఏపి రైతు సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు నివాళులర్పించారు.

తిక్కవరం లో మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-మర్రిపాడు: ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన 'మా నమ్మకం నువ్వే జగన్-జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమమాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు, వైసిపి నాయకులు చంద్ర నారాయణ స్వామి, సారధ్యంలో 3 దవ రోజు మర్రిపాడు మండలం పల్లవోలు సచివాలయం పరిధి లోని తిక్కవరం గ్రామంలో, సచివాలయ కన్వీనర్, గృహ సారథులు ప్రారంభించి గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా చంద్రా నారాయణ స్వామిమాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటినుండి పేద, మధ్య తరగతి కుటుంబం అభివృద్ధి చెందాలనే ఉద్దేశం తో ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. అక్క చెల్లమ్మల సంక్షేమం కోసం వారు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మహిళా అభివృద్ధి జగన్ తోనే సాధ్యమన్నారు. ఎందుకంటే కరోనా కష్టకాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు.ప్రజలు వీటన్నిటిని గుర్తించి,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024 లో ఆశీర్వదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత మెజారిటీ వచ్చేలా కృషి చెయ్యాలన్నారు.ముఖ్యమంత్రి జగన్ పైన ప్రజల్లో నమ్మకం నిండుగా ఉందని ఈకార్యక్రమం ద్వారా అర్థమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వం విజయ దుందుభి మోగించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బోయపాటి నాగేశ్వరరావు, నాయకులు గంగినేని సుబ్బరాయుడు, ముప్పాళ్ళ తిరుపతి, సోంపల్లి. చిట్టిబాబు గృహ సారథులు గంగినేని అనిల్, సాయి, వినోద్ నాగార్జున, చెన్నరాయుడు, సింహాద్రి, మల్లికార్జున, పోతులూరి వెంకటేశ్వర్లు, గోమసాని శీను, కోట వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఈస్టర్ పండుగ ప్రత్యేక ప్రార్ధనలో జనసేన నాయకులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఈస్టర్ పండుగ సందర్భంగా నెల్లూరు సిటీ సెయింట్ జోసెఫ్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో జనసేన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గెలవాలని పవన్ కళ్యాణ్ ప్రజా ప్రభుత్వం జనసేన ప్రభుత్వం రావాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుతూ ప్రార్థన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధర్మం దారి తప్పిన రోజు తిరిగి దేవుడు ఏదో ఒక రూపం లో తిరిగి వస్తాడు అనే నమ్మకానికి నిదర్శనం ఈస్టర్ పండుగలోకం లో చెడు ను, మరణాన్ని జయించి యేసు పునరుత్థానం ఈస్టర్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమం లో వర కుమార్, మౌనీష్, చిన్న రాజా, ప్రసన్న, హేమచంద్ర యాదవ్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంను పరిశీలించిన ఆర్జెడి

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: కొత్త విద్యాసంవత్సరానికి సంబంధించిన జీవీకే మెటీరియల్ను భద్రపరిచేందుకు అవసరమైన స్ట్రాంగ్ రూమును రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు పరిశీలించారు. ఆదివారం ఆయన ఏఎస్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గదులను పరిశీలించారు. జేవీకే మెటీరియల్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాచిపెట్టేందుకు అనుగుణంగా ఉన్న రూమును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల కు సంబంధించిన జగనన్న విద్యా కానుక కిట్లను స్ట్రాంగ్ రూములో భద్రపరచనున్నట్లు తెలిపారు. త్వరలో కిట్లు వస్తాయని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జ్యోతి ,సి ఆర్ పి లు రఫీ, సుధాకర్ ,దొరబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లూరు కలెక్టర్ బదిలీ సందర్భంగా కమిషనర్ వీడ్కోలు

విశాలాంధ్ర - నెల్లూరు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు బదిలీ సందర్భంగా సూళ్లూరుపేట మునిసిపల్ కమిష నర్ నరేంద్ర కుమార్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంలో కార్పొరేషన్ సిబ్బంది బొబ్బసురేష్, కాంట్రాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

డాక్టర్ ఖజామీయాకు గౌరవ డాక్టరేట్

- ఢిల్లీకి చెందిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఎంపిక
- ఆర్ఎంపీ కి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: గ్రామీణ ప్రాంతంలో గత నాలుగు దశాబ్దాలుగా పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి ఖాజామీ యాకు ఢిల్లీ మ్యాజిక్ ఆర్ట్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. ప్రజా సేవ చేస్తే ఏ రంగంలో వారికైనా అరుదైన గౌరవాలు లభిస్తాయన్నది ఇందుకు నిదర్శనం. ఏఎస్ పేట మండల కేంద్రంలో గత నాలుగు దశాబ్దాలుగా ప్రజలకు డాక్టర్ ఖాజా మియా వారి కుమారులు వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించి వారి మనసులో నిలిచిపోయారు. వీరి వృత్తి ధర్మం, ప్రజా సేవ, తదితర విషయాలను ఆ నోట ఈ నోట పడి ఢిల్లీ మ్యాజిక్ యూనివర్సిటీ నిర్వాహకుల కు చేరింది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు, సామాజిక సేవలు విభాగాల్లో గుర్తింపు పొందిన డాక్టర్ ఖాజామీయా ను గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించారు. రెండు రోజుల క్రితం న్యూఢిల్లీలో జరిగిన యూనివర్సిటీ ప్రత్యేక కార్యక్రమాల్లో డాక్టర్ ఖాజామీయాకు గౌరవ డాక్టరేట్ తో పాటు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రదానం చేశారు. అరుదైన ఈ గౌరవం దక్కించుకోవడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు డాక్టర్ సిరాజ్ మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన రెడ్ క్రాస్ సొసైటీ, సెయింట్ జాన్ అంబులెన్స్ సంస్థల ద్వారా అనేక ఉచిత వైద్య శిబిరాలను రక్తదాన శిబిరాలను నిర్వహించారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలలో సైతం చురుకైన పాత్రను ఖాజామియా డాక్టర్ పోషించారని తెలిపారు. కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల్లూరు అధ్యక్షుడిగా రాష్ట్ర ఫెడరేషన్ నాయకులుగా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఢిల్లీ యూనివర్సిటీ ఆవరణలో ఈ గౌరవ డాక్టరేట్ అందజేశారని తెలిపారు. తన తండ్రి చేసిన సేవలకు గుర్తింపుగా ఢిల్లీ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

ప్రతి ఇంట ప్రతినోట..జగనన్నమాట..

- వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: అవ్వ,తాతలు, అక్క చెల్లెమ్మలు, అన్న తమ్ముళ్లు, చదువుతున్న విద్యార్థి,విద్యార్థులతో సహా ప్రతిఇంట ప్రతినోట జగనన్న మాట వినిపిస్తున్నదని వైసీపీనాయకులు అన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారి పాలెం మండలం లోని వలేటివారి పాలెం గ్రామ సచివాలయం కోడ్ నెంబర్ 10890094 పరిధిలోని ఎస్సీ కాలనీలో ఆదివారం సచివాలయ కన్వీనర్లు, గ్రామ నాయకులు, గృహసారధులు, వలంటీర్లు గడపగడపకు తిరిగి జగనన్నే మా భవిష్యత్తు-నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్లు, గృహసారధులు, పార్టీ శ్రేణులు,వలంటీర్లకు ప్రజలు అడుగడుగునా ఆత్మీయస్వాగతం పలికారు.అన్ని వర్గాల ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గత ప్రభుత్వం పరిపాలన జగనన్న ప్రభుత్వం పరిపాలనకు మధ్య ఉన్న తేడాను వివరిస్తూ ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందుతున్నారు అని వారికి కరపత్రాన్ని చదివి వినిపించారు. ప్రజల నుంచి సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చినమాటను నిలబెట్టుకొని తమతో పాటు అన్ని వర్గాల ప్రజలకున్యాయం చేశారనే మాట వినిపించింది.గత 46నెలలుగా సంక్షేమాభివృద్ధి పథకాలతో తమకు అండదండ గా సీఎం జగన్మోహన్ రెడ్డి నిలుస్తున్నారని అవ్వాతాతలు, అక్కా చెల్లెమ్మలు సంతోషం వ్యక్తం చేశారు.గృహ యజమానుల నుండి అంగీకారంతో గృహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటికి అంటిస్తూ, కరపత్రాలు ఇచ్చి మళ్ళీ జగనన్న నే ముఖ్యమంత్రి ని చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో పరిటాల వీరాస్వామి, గురిజాల క్రిష్టయ్య, కుంబాల క్రాంతి కుమార్, కట్టా హనుమంతురావు, గుత్తా గోపి, పరిటాల సింగయ్య, దాసరి సింహాద్రి, ఆరేటి మాధవరావు, గాలం నాగేశ్వరరావు, దుద్దూరి అనిల్, పొట్టేళ్ల అంజయ్య, పిన్నిక పెదఅంజయ్య, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సరైన సమయానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సంక్షేమ క్యాలెండర్ ను ముందుగానే ప్రకటించి, ఆయా తేదీల్లో టంఛన్ గా సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రాష్ట్ర చరిత్రలో జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లి గూడూరు మండలం ముంగలదొరువు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా పర్యటించిన మంత్రికి గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2024 మార్చి వరకు సంక్షేమ క్యాలెండర్ ను ముందుగానే ప్రకటించి, తేదీల వారీగా ఆయా పథకాల లబ్ధిని ప్రజలకు పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ఏడాదికి సంబంధించి సంక్షేమ క్యాలెండర్ ను ముఖ్యమంత్రి ప్రకటించడం పేదల పట్ల ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఈ గ్రామంలో రూ.42 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ. 30 లక్షలతో సైజు కాలువలు నిర్మించామని, 18 లక్షలతో తాగునీటికి సంబంధించి పనులు చేపట్టామని, మొత్తంగా 90 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే చింతోపు గ్రామపంచాయతీ పరిధిలో రూ. 3.73 కోట్ల తో సచివాలయ, రైతు భరోసా, వైయస్సార్ హెల్త్ క్లినిక్, సిమెంట్ రోడ్డు నిర్మాణాలను చేపట్టామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందాయో, లేదో తెలుసుకోవడం, సాంకేతిక కారణాలతో ఎవరికైనా పథకాలు అందకపోతే అందించడం, గ్రామాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయ వంతంగా చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు యోధుడు పులి రామకృష్ణ మృతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కమ్యూనిస్టు యోధుడు పులి రామకృష్ణ శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతితో పలువురు నివాళులర్పించారు. కమ్యూని స్టు యోధుడు పులి రామ కృష్ణయ్య నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా పార్లపల్లి గ్రామంలో పుట్టారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో 1962 లో ఫుల్ టైమర్ అయ్యారు. డా.పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలలో వైద్యుడిగా ట్రెనింగ్ అయ్యారు. 1968లో నక్సల్బరీ పోరాట ప్రభావంతో సహచరి రమణమ్మతో కలసి శ్రీకాకుళ గిరిజన పోరాటంలో పాల్గొనేందుకు ఏజెన్సీ వెళ్లారు. అక్కడి పోరాటం వెనుకతట్టు పట్టిన సమయంలో ఉద్యమ అవసరంలో భాగంగానే తిరిగి ప్రకాశం జిల్లాకు వచ్చారు. 1972 లో నల్లమల అటవీప్రాంతంలో అరెస్టయ్యారు. పార్వతీపురం కుట్రకేసుతో పాటు శ్రీకాకుళం జిల్లాలోని అనేక కేసుల్లో దంపతులు ఇద్దరిని ముద్దాయిలుగా చేసి జైల్లో పెట్టారు. అన్నికేసులు వీగిపోయినా శ్రీకాకుళం బూర్జడి డెకాయిటీ కేసులో శిక్షపడి 1977 నుండి 1981 వరకూ జైల్లో ఉన్నారు. విడుదలైన తర్వాత స్వగ్రామమైన నెల్లూరు జిల్లా పార్లపల్లిలోనే వ్యవసాయం చేసుకొంటూ ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా ఉంటూ చాలాకాలం పాటు ప్రజా ఉద్యమాల్లో భాగమయ్యారు. ఆరోగ్యం పూర్తిగా సహకరించక గత కొంతకాలంగా ఇంటికి పరిమితమైన కామ్రేడ్ రామకృష్ణన్న శనివారం రాత్రి 9 గంటలకు కన్నుమూశారు. జీవితాంతం నమ్ముకున్న ఆశయంతోనే జీవించిన కామ్రేడ్ రామకృష్ణన్న ఉద్యమ కారులందరికీ ఆదర్శప్రాయుడు పులి రామకృష్ణయ్య మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కే వినోదమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగుల రమణయ్య, పౌరహక్కుల సంఘ నాయకులు అబ్బాయి రెడ్డి, ఎల్లంకి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు సిద్దిపేట వెంకటేశ్వర్లు, సాగర్ లతోపాటు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయన అంతిమ యాత్రలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.

మామూడూరు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా 3వ రోజు మామూడూరు ఎస్సీ కాలనీ లో ఆత్మకూరు నియోజక వర్గ శాసనసభ్యులు మేకపా టి విక్రమ్ రెడ్డి పర్యటిం చారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అంద చేసిన సంక్షేమ పథకాల వివరాలను లబ్దిదారులకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ప్రతి ఇంటికి అందచేసిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆర్థిక ప్రోత్సాహంతో పాటు సంక్షేమం అందించడమే లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు - జగనన్నే మా నమ్మకం..

విశాలాంధ్ర - నెల్లూరు: నగర శాసనసభ్యులు పోలు బోయిన అనిల్ కుమార్ యాదవ్ ఆదేశా లపై 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి , గృహ సారథులు, వైఎస్ఆర్ సీపీ నేతలతో కలిసి గిరిజన సంఘం లో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కర్తం మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లిన ఆత్మీయ పలకరిం పులు, ప్రభుత్వ పనితీరుపై హర్ష ధ్వానాలు వ్యక్తం చేశారని, సీఎం జగన్ స్టిక్కర్లు వాకిళ్ళకు సెల్ ఫోన్ లకు ఇష్టంగా అతికించుకున్నారని, మళ్లీ జగనన్న సీఎం కావా లనేది ప్రజల ఆకాంక్ష అని తెలిపారు.



మాలకొండ దేవస్థానం మెట్లు మార్గం పరిశీలించిన ఏఈ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: వలేటి వారిపాలెం మండలంలో ప్రసిద్ధపుణ్యక్షేత్రం అయిన మాల కొండ దేవస్థానంకు నూత నంగా మెట్ల మార్గం నిర్మించ తల పెట్టారు. దానికి సంబంధించి విద్యుత్ పోల్స్, విద్యుత్ వైర్లు నూతనంగా వేసేందుకు ఎటువంటి అడ్డం కులు లేకుండా చేసేందుకు మాలకొండ ఆలయ కార్యనిర్వ హణా ధికారి కె.బి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మాలకొండ దేవ స్థానం మెట్ల మార్గాన్ని ఎలక్ట్రికల్ ఏ. ఈ మధుబాబు ఆదివారం పరిశీలిం చారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వర్తమాన భారతదేశం- వామపక్షాల ఐక్యత ఆవశ్యకతపై చర్చా గోష్టి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రకా శం జిల్లా శాస్త్రీయ సామ్య వాద అధ్యయన వేదిక (సైంటిఫిక్ సోషలిస్టు స్టడి సర్కిల్) సిపిఐ ఉద్యమ నిర్మాత చంద్ర రాజేశ్వం'రావు 29 వర్ధంతి సందర్భంగా బంగోలు సిపిఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు ఏపి రైతు సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు నివాళులర్పించారు. అనంతరం వర్తమాన భారతదేశం వామపక్షాల ఐక్యత అవశ్యకతపై జరిగిన చర్చాగోష్టిలో పాల్గొన్న ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు పాల్గొ న్నారు. బలిజేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన దేశంలో ఎదుర్కొంటున్న రాజకీయ సామాజిక, సాంస్కృతిక రంగాలలో క్షీణ దశ స్పష్టంగా కనబడుతుందని భారతీ సంస్కృతి దేశ భక్తి ముసుగులో అధికారంలోకి వచ్చిన బిజెపి సమైక్యతను రాజ్యంగ స్ఫూర్తిని దెబ్బ తీసి లక్షల కోట్ల రూపాయలు ప్రజల సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేస్తోంది. దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోంది అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలి: లోక్‌సత్తా

విశాలాంధ్ర-లింగసముద్రం: రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న ప్రత్యేక హోదా ను కల్పించి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలకొండా రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఇస్తానన్న హామీలను విశాఖ రైల్వే జోన్ ను వెంటనే మంజూరు చేసి విభజన సందర్భంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఆంధ్రరాష్ట్ర అన్నపూర్ణ అయిన పోలవరం ప్రాజెక్టుకు భారీగా నిధులు మంజూరు చేసి త్వరిత గతిన పూర్తి చేయించి సాగునీరు, తాగునీరు అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం గా చేయాలని కోరారు. వైసిపి పార్లమెంట్ సభ్యులు, టీడీపీ పార్లమెంట్ సభ్యులు, జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరారు.

చర్చిలు, మసీదుల విషయంలో రాజకీయాలు తగవు

- వైసిపి మైనార్టీనేత సమీర్ ఖాన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చర్చిలు, మసీదుల విషయంలో రాజకీయాలు చేయటం మంచిది కాదని వైసీపీ మైనార్టీ నేత సమీర్ ఖాన్ విమర్శించారు. నెల్లూరు నగరంలోని జండా వీధిలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి కనుసన్న లోనే ఐఎస్ఎల్ నేత చెప్పుకునే సమీ ముఖ్యమంత్రి జగన్ పై విమర్శలు చేస్తున్నారని సమీర్ ఖాన్ ఆరోపించారు. గణేష్ నిమజ్జన ఘాట్ ,లక్ష దీపోత్సవ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను, నాయకులను పిలిపించింది నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేవని అవి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేకే ఉన్నాయని ఆయన విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు మంచివని చెప్పుకున్న మనిషి సమి అని విమర్శించారు. పెన్నా నదిలో నిమజ్జనం చేయాల్సిన విగ్రహాలను గణేష్ నిమజ్జన ఘాట్ పేరుతో బారాషాహిద్ దర్గా చెరువు వద్దకు తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చలువ వల్లే బారాషాహీద్ దర్గాలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయలతో దర్గాలో ఆర్చి లను నిర్మిస్తున్నారని వివరించారు. ఇకనైనా దర్గా విషయంలో రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

డిఎస్పీ వెంకటేశ్వర రావు మృతి కి సంతాపం

విశాలాంధ్ర-మర్రిపాడు: ఆత్మకూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అధికారి (డిఎస్పీ) గా విధులు నిర్వహించి ఇటీవల సాధారణ బదిలీల్లో గుంటూరు కు బదిలీ పై వెళ్లి న వెంకటేశ్వరరావు అనా రోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల మర్రిపాడు పోలీస్ స్టేషన్ లో ఎస్.ఐ విస్వశనాథ్ రెడ్డి,ఏ.ఎస్.ఐ శ్రీనివాసులు రెడ్డి,పోలీస్ సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.

వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏఎస్ పేట మండలం కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. స్థానిక సంజీవ నగర్ కాలనీలో వె లిసి ఉన్న బాల చౌడేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. 55 సంవత్సరాల క్రితం నిర్వహించిన జ్యోతుల ఉత్సవం ఐదు దశాబ్దాల తర్వాత ప్రస్తుతం నిర్వహించారు. స్థానిక తొగట వీర క్షత్రియులు (చేనేత కార్మికులు) ఆధ్వర్యంలో జ్యోతుల ఉత్సవాలు నిర్వహించారు. రెండు రోజులపాటు సంజీవ నగర్ కాలనీలో పండగ వాతావరణం నెలకొన్నది. స్థానిక బీసీ నాయకులు పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తోకటవీర క్షత్రియులు ఉత్సవాలు తిలకించేందుకు తరలి వెళ్లారు. దూర ప్రాంతాల్లో ఉన్న బంధు వులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి పలు వీధుల్లో ఉత్సవాలు నిర్వహిం చారు. అమ్మవారికి ఉత్సవాల సందర్భంగా జీవాలను నైవేద్యంగా సమర్పిం చారు. అనంతరం గ్రామానికి తరలివచ్చిన బంధువులు, భక్తులకు బంతి భోజనాలు పెట్టారు. ప్రత్యేక జ్యోతులు వివిధ రకాల విన్యాసాలు భక్తులను అలరించాయి.

విజయవంతంగా 'మా నమ్మకం నువ్వే జగన్'

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మా నమ్మకం నువ్వే జగన్ - జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా చుండి సచివాలయం కోడ్ నెంబర్ 10890083 పరిధిలో చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, సచివాలయకన్వీనర్ ఇరుపని అంజయ్య, గృహసారధి పి. బాలకృష్ణ మాజీ సర్పంచ్ కామినేని నరసింహం, వైసీపీ నాయకులు ఇరుపని లక్ష్మీనరసింహం, వలంటీర్ ఎస్.భాగ్యలక్ష్మి తదితరులు మూడవ రోజు కూడామా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతం గా కొనసాగింది. ఇంటింటికి వెళ్ళి మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను పంపిణి చేసి ఇంటింటికి వెళ్ళి జగ న్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి,పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులతో, ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రవేశపె ట్టిన పథకాలు గురించి వివరించి,ఇంటి యజమాని కోరిక మేర కు జగనన్న మొబైల్ స్టిక్కర్స్, డోర్ స్టికర్స్ ను అంటించి 829 6082960 అనే నెంబర్ కి మిస్డ్ కాల్ చేయించి వచ్చే ఎన్నికల్లో కూడా జగనన్ననే ముఖ్యమంత్రి గా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల, గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయాలు సంపాదన కోసం కాదు.. సమాజం లో మార్పు కోసం..

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజలకు అండగా నిలబడటం, జరుగుతున్న అన్యాయాల పై పోరాడటం టీడీపీ ప్రాథమిక అంశాలు..తమ బిడ్డల భవిష్యత్తు బాగుపడాలంటే టిడిపి అధికారంలోకి రావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలను రాబోవు సార్వత్రిక ఎన్నికల గెలుపునకు దిక్సూచిగా మార్చారు షేక్ అబ్దుల్ అజీజ్.. నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి.నెల్లూరు రూరల్ నియోజక వర్గం 31 వ డివిజన్ వైసీపీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ అల్లాబక్షు ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ జిల్లా టిడిపి కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ నూతనంగా టిడిపిలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాజకీయాలు పేరు, డబ్బు సంపాదన కోసం, దౌర్జన్యాలు చేయడం కోసం కాదని, సమాజంలో మార్పు కోసం రాజకీయాల్లోకి రావాలని తెలిపారు.. సమాజం లోని పీడిత ప్రజలకు అండగా నిలబడాలని, ప్రజలపై జరుగుతున్న అన్యాయాలు, వేదనల పై వారికి అండగా నిలబడి పోరాడాలని, ఇవే టిడిపి ప్రాథమిక అంశాలని తెలిపారు. తమ బిడ్డల భవిష్యత్తు బాగుపడాలంటే టిడిపిలో అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారని, అందుకు నిదర్శనం ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలేనని రాబోవు సార్వత్రిక ఎన్నికల గెలుపుకు అవి దిక్సూచిగా మారాయని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా టిడిపి క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జిలకు తెలపాలని, ప్రతి 30 ఇళ్లకు కుటుంబ సాధికార సారథులను నియమించ బోతున్నామని, ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వారికి అండగా నిలబడి పోరాడుతామని తెలిపారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా రేపు నెల్లూరు రూరల్ లోని విద్యుత్ భవన్ వద్ద నిరసన తెలుపబోతున్నామని, ఎండనక వాననక ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా దానిపై గళం విప్పడానికి తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా నాయుడు, పెంచల్ నాయుడు, కంటే సాయి బాబా, మేకల నరేంద్ర రెడ్డి, సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, సోమశేఖర్ రెడ్డి, జహీర్, రమణ నాయుడు, ఇలియాస్, మునాఫ్, సురేంద్ర పాల్గొన్నారు.

వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని దశల వారి ఆందోళనలు గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (వీఆర్ఏ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయం, జేమ్స్ గార్డెన్, నెల్లూరులో పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కే. పెంచల నరసయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. సుబ్బయ్య మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్లో అతి తక్కువ వేతనాలతో పనిచేసేది వీఆర్ఏలు. చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు జీతాలు పెంచుతామని, ఇతర సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం పరిష్కారం కాలేదు. గతంలో పోరాడి సాధించుకున్న డి ఏ ను రద్దు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేశారు. నామి నీలుగా పనిచేస్తున్న వారసులను వీఆర్ఏలుగా నియమిస్తామని ఇంతవరకు దాని గురించి పట్టిం చుకోలేదు. ఇప్పటికే అనేక దఫా లుగా ఈ సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహ రిస్తుందే తప్ప ఏ ఒక్కటి పరిష్కరించలేదు. అసలు వీఆర్ఏ వ్యవస్థ లేనట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళనకు చేస్తామని తెలియజేస్తున్నాము. ప్రభుత్వం దిగి రాకుంటే జూన్ మొదటి వారంలో నిరవధిక సమ్మె లోకిపోయే దానికి వెనకాడ బోమని తెలియ జేస్తున్నాము. దశల వారి పోరాటాలు ఏప్రిల్ 10 నుంచి 30 వరకు ఎమ్మెల్యేలుమంత్రులకు సామూహిక రాయబారాలు ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు మే 2 నుండి 10 వరకు విజయ వాడలో రిలే దీక్షలుజూన్ మొదటి వారంలో నిరవధిక సమ్మె. సమావేశంలో భాస్కర్, చెంచయ్య, ఓబులేసు, చంద్ర, సీతమ్మ, బాష, శీను, సుధాకర్ పాల్గొన్నారు.